క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ

శంకరపట్నం: హైదరాబాద్‌లో డిసెంబర్1న నిర్వహించే మాలల సింహగర్జన పోస్టర్‌ను కేశవపట్నంలో మాలమహానాడు నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. సింహగర్జనను విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు కిష్టస్వామి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి అంజయ్య, జిల్లా అధ్యక్షుడు శంకర్, ప్రభాకర్, నర్సింహాస్వామి, రాజనర్సు, అనిల్, అర్జున్, ప్రణదీప్, కిరణ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

గన్నేరువరం: ఆయిల్‌పామ్ సాగు రైతులకు లాభసాటిగా ఉంటుందని ఉద్యానశాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. పంట సాగుపై మండలకేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం యాస్వాడ గ్రామంలో ఈ పంట సాగు చేస్తున్న అప్పిడి శ్రీరామ్‌రెడ్డి పొలాన్ని పరిశీలించి తగు సూచనలు, తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. మండల వ్యవసాయశాఖ అధికారి కిరణ్మయి. లోహియా కంపెనీ సీఈవో సిద్ధాంత, ఏఈవోలు ప్రశాంత్, సాయికుమార్, అనూష, కీర్తి, ఫీల్డ్ మేనేజర్ భరత్, హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ క్రాంతి, రైతులు పాల్గొన్నారు.

వరికొయ్యలు కాల్చొద్దు

చిగురుమామిడి: రైతులు వరి కొయ్యలు, ఎండుగడ్డిని కాల్చితే వాతావరణ కాలుష్యంతోపాటు భూసారం దెబ్బతినడంతో పాటు పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని మండల వ్యవసాయాధికారి రాజులునాయుడు అన్నారు. మంగళవారం చిగురుమామిడిలో మాట్లాడారు. ప్రకృతి సమతుల్యత దెబ్బతిని ఖనిజ లవణాలు తగ్గి పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయని, వరి కొయ్యలు నేలలో కలియదున్నడం వల్ల సేంద్రీయ కర్బనశాతం పెరిగి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ద

ట్రాఫిక్‌రూల్స్ పాటించాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ, విద్యార్థులు

హుజూరాబాద్: వాహనదారులకు ట్రాఫిక్‌రూల్స్‌పై అవగాహన కల్పించేందుకు శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.సీఐ తిరుమల్ గౌడ్ హాజరై మాట్లాడారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్‌రూల్స్‌ను పాటిస్తే ప్రమాదాలు బారిన పడకుండా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజు, డీన్ మంద శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బడిలో చేరిక

మానకొండూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు తహసీల్దార్ రాజేశ్వరి చొరవతో తిరిగి పాఠశాలలో చేరారు. మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన అనూష, రామలక్ష్మి, దివ్య తొమ్మిదో తరగతి చదువుతున్నారు. కొద్ది రోజులుగా పాఠశాలకు హాజరు కాకపోవడంతో గత శనివారం తహసీల్దార్ రాజేశ్వరి, మండల విద్యాశాఖ అధికారి ఎం మధుసూదనాచారి విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చదువు ప్రాముఖ్యత వివరించడంతో విద్యార్థినులు మంగళవారం పాఠశాలకు హాజరయ్యారు. హెచ్ఎం డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న ఫాదర్, క్రైస్తవులు

హుజూరాబాద్: పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో మంగళవారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చర్చి ఫాదర్ రెవరెండ్ జాన్‌బాబు దైవ సందేశం వినిపించారు. అనంతరం చర్చిలో క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ప్రెస్బిటేట్ సెక్రటరీ సాల్లు బాబు, ట్రెజరర్ అమర్లపూడి ప్రియాంక చరణ్, గూడపు రవీందర్, సాల్లు మహేందర్ తదితరులున్నారు.

ముసుగు తొలగించాలి

తిమ్మాపూర్: మండలంలోని బస్టాండ్ ఎదుట రెండేళ్ల క్రితం నెలకొల్పిన అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలపై ముసుగును డిసెంబర్ 6 లోగా తొలగించాలని నూతన ఏర్పాటు చేసిన జేఏసీ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం జేఏసీని ఏర్పాటు చేశారు. జేఏసీ తీసుకునే ప్రతీ నిర్ణయానికి సభ్యులు కట్టుబడి పనిచేయాలన్నారు. నిరసన కార్యక్రమాలు రూపొందించాలని సభ్యులు పేర్కొన్నారు. జేఏసీ కన్వీనర్లుగా మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, దుండ్ర రాజయ్య, బోయిని తిరుపతి, అంబాల సతీశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కొమురయ్య, రాములు, అశోక్, ఎడ్ల జోగిరెడ్డి, అంజయ్య, లక్ష్మణ్, తిరుపతి, ఆంజనేయులు, జలపతి, కృష్ణబాబు, ఓదయ్య, శ్రీనివాస్, అనిల్, రాజ్కు మల్లేశం, బాబు, మురళి, కృష్ణ, దుర్గా ప్రసాద్, సంపత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చొప్పదండి: సైనిక శిక్షణ పాఠశాలలో వేడుక నిర్వహిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపాల్

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హుజూరాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి పాలడుగుల అలేఖ్య రాజ్యాంగం ప్రాముఖ్యత వివరించారు. రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతని పలువురు పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని స్కూల్, కాలేజీల్లో నిర్వహించిన



హుజూరాబాద్: మాట్లాడుతున్న జడ్జి అలేఖ్య

నాటికలు ఆకట్టుకున్నాయి. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పుస్తకాలు అందజేశారు.


శంకరపట్నం: కేశవపట్నంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు


తిమ్మాపూర్: బుక్స్ అందిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి


గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో


హుజూరాబాద్: మాంటిస్సోరిలో నాటిక ప్రదర్శన


జమ్మికుంట: మాట్లాడుతున్న డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ రమేశ్


చిగురుమామిడి: సుందరగిరిలో రాజ్యాంగ స్థూపం వద్ద డీఎస్పీ నాయకుల నివాళి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర: కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలో రూ.పదిలక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, రోడ్డుపనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజితశ్రీనివాస్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ తిరుమల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి

అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మధురానగర్, పత్తికుంటపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు రెండు జతల దుస్తులు ఎల్‌కేజీ, యూకేజీ పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. సీడీపీవో కస్తూరి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుక, టీచర్ లక్ష్మి,గౌతమి, నాయకులు పాల్గొన్నారు.

రామడుగు: గరీబుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి


పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని వన్నారంలో పంచాయతీ భవనం, సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజాపాలన విజయోత్సవం, రాజ్యాంగ దినోత్సవం సమావేశంలో మాట్లాడారు. గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, పిండి సత్యంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మరవేని తిరుపతి, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు హరీశ్, నర్సింగరావు, అంజనీప్రసాద్, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు శుక్రుద్దీన్, మాజీ సర్పంచ్ కోల రమేశ్, తహసీల్దార్ వెంకటలక్ష్మీ, ఎంపీడీవో రాజేశ్వరీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని రాఘవాపూర్‌లో రూ.ఇరవై లక్షలతో జీపీ భవన నిర్మాణానికి, ఊటూరులో సీసీరోడ్డు, అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపేదల పక్షపాతి అని రైతు, మహిళా సంక్షేమం గ్రామాల అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పని చేస్తుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపు శ్రీనివాసరెడ్డి, రేమిడి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. భవన నిర్మాణానికి వంగల నర్సింహారెడ్డి రెండు గుంటల స్థలం దానం చేయగా ఎమ్మెల్యే అభినందించారు. అలాగే చొక్కారావుపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. తహసీల్దార్ నరేందర్, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల


గన్నేరువరం: భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. తాడికల్‌లో అంగన్‌వాడీ భవనానికి కారు లైట్ల వెలుతురులో భూమిపూజ చేశారు. మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు బస్వయ్య, వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ సర్పంచ్ తిరుపతి, ఉన్నారు.

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని మహాత్మానగర్‌లో సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.

క్రీడా వార్తలు

బాక్సింగ్ పోటీల్లో విద్యార్థుల సత్తా



తిమ్మాపూర్: మండలంలోని మహాత్మానగర్ శ్రీచైతన్య డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు ఈనెల 22 నుంచి 24 వరకు జరిగిన స్టేట్ లెవల్ ఎస్‌జీఎఫ్ బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటారు. అండర్ -19 విభాగంలో మానేటి రామ్ చరణ్‌రెడ్డి బంగారు పతకం సాధించిజాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. అండర్ -17 విభాగంలో రాపెల్లి రితీశ్, విరాట్ కోహ్లి, వైభవ్ శ్రీహర్ష కాంస్య పతకాలు సాధించారు. హ్యాండ్‌బాల్ పోటీల్లో గజ్జెల రామ్‌చరణ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని అకాడమీ ప్రిన్సిపాల్ పల్లె శ్యాం సుందర్‌రెడ్డి తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి, డైరెక్టర్ నరేందర్ రెడ్డి, డీన్‌జగన్మోహన్‌రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పీడీ మహిపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, కోచ్ వికాస్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ స్కూల్ విద్యార్థులు వి. వంశిక, పి. శ్రీహర్ష జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు బిహార్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను వంశిక, శ్రీహర్ష ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి అభినందించారు.

చొప్పదండి: జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు మండలంలోని రుక్మాపూర్ శివారు సైనిక శిక్షణ పాఠశాల విద్యార్థి కె. హేంరాజ్ ఎంపికయ్యాడు. ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో జరిగే జాతీయ స్థాయి అండర్- 17 విభాగంలో రన్నింగ్ పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్‌రాజు, ఇనాక్, బాలసుందర్‌రావు, విక్రమ్, తదితరులు అభినందించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీని హైదరాబాద్ మలేరియా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి ఈ.నాగయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ రికార్డులు, మలేరియా, డెంగీ కేసులు నమోదు, సీజనల్ వ్యాధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫీవర్ సర్వే, డ్రై డే, యాంటిలార్వల్ ఆపరేషన్, వార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, హెడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆఫీస్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్‌కుమార్, జోనల్ మలేరియా ఆఫీస్ ఎంపీహెచ్‌ఈవో అజయ్‌కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ మల్లయ్య సూపర్‌వైజర్ సదానందం, ఫార్మసిస్ట్ శ్రీధర్, స్టాఫ్‌నర్స్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతుల సంఘం రాష్ట్ర కోకన్వీనర్‌గా రాము



జమ్మికుంట: తెలంగాణ రైతు సంఘం అనుబంధంగా ఈ నెల 25న వరంగల్‌లో నిర్వహించిన సదస్సులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, మూడ్ శోభన్ ఆధ్వర్యంలో పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్‌గా జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన చెల్పూరి రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాము మాట్లాడారు. తెలంగాణ పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మద్దతు ధర అమలు, రూ.2 లక్షల రుణమాఫీపై రైతుల పక్షాన, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై రైతుల కలిసి పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. నమ్మకంతో ఎన్నుకున్న రైతు సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

- **ఓటరు జాబితాపై సమావేశం**

ఇల్లందకుంట: ఎంపీడీవో ఆఫీసులో మంగళవారం ఓటర్ జాబితా ప్రచురణపై ఎంపీడీఓ పుల్లయ్య ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఏమైనా సందేహాలు ఉంటే తెలపాలని కోరారు.

- **అదనపు ఓటర్లు నమోదు**

శంకరపట్నం: మండలంలో 1634 అదనపు ఓటర్లు నమోదయ్యారని ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. అనంతరం అభ్యంతరాలు స్వీకరించారు.

- **చెడు అలవాట్లకు బానిస కావొద్దు**

గంగాధర: యువత చెడు అలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ ఎస్సై వినయ్‌భాస్కర్ అన్నారు. మండలంలోని మధురానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం యువత మేలుకో అనే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు.

- **క్రీడాకారులకు సన్మానం**

రామడుగు: రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన హ్యాండ్ బాల్‌పోటీలలో ఉమ్మడి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన రామడుగు -7 షూటర్స్ హ్యాండ్‌బాల్ టీం క్రీడాకారులను రామడుగు పాఠశాల క్రీడామైదానంలో మంగళవారం రామడుగు మాజీ వార్డు సభ్యుడు ఘనంగా సన్మానించారు.

- **దీక్షా దివస్ విజయవంతం చేయాలి**

హుజూరాబాద్: జిల్లా కేంద్రంలో 29న నిర్వహించే దీక్ష దివస్‌ను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు బండ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో మాట్లాడారు. నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. దీక్ష దివస్‌తో తెలంగాణలో కాంగ్రెస్‌పై మరో ఉద్యమం మొదలవుతుందన్నారు.

- **ఈవీఎంలపై అపోహలు వద్దు**

జమ్మికుంట: ఈవీఎంలపై అపోహలు వద్దని తహసీల్దార్ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో బ్యాలెట్ విధానాన్ని పునఃప్రారంభించాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసిందని, ఈవీఎం ట్యాంపరింగ్‌పై పిటిషనర్ వాదనలను తిరస్కరించిందన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలు

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామంలో ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా ప్రత్యేక అధికారి, తహసీల్దార్ రమేశ్‌బాబు ఉపాధి పనుల కల్పనలో పశువుల షెడ్డు నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేశారు. పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి, లబ్ధిదారులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సైదాపూర్: మండలంలోని దుద్దెనపల్లిలో రైతు వడ్లకొండ రాజేందర్‌రెడ్డి పశువుల పాకకు ఈజీఎస్ జాయింట్ కమిషనర్ నర్సింహులు ముగ్గుపోశారు. సోమారం ఆదర్శ పాఠశాలకు వరద ముప్పు వాటిల్లకుండా పనులు ప్రారంభించారు. ఆర్డీవో శ్రీధర్, ఏపీడీ శ్రీకృష్ణ, ఎంపీడీవో యాదగిరి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని కనగర్తి ,లక్ష్మాజిపల్లి , మల్యాల గ్రామాల్లో కలెక్టర్, సమాచార పౌరసరఫరాలశాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి వడ్లకొండ అనిల్‌కుమార్ బృందం ప్రజాపాలనపై కళాజాత నిర్వహించారు. కోమల, శ్రీధర్, సురేశ్, తిరుపతి,రాజు, సాయికుమార్ పాల్గొన్నారు.


శంకరపట్నం: కేశవపట్నం మెయిన్‌రోడ్డు పక్కన మంచినీటి పైపులైన్ లీకేజీ అయింది. స్తంభం వేసేందుకు పైపులైన్‌పైనే డ్రిల్లింగ్ చేయడంతో పైపుపగిలి నీరంతా వృథాగా పోతోంది. మూడు రోజుల క్రితం మరోచోట పైపులైన్ పగిలిపోవడంతో తాగునీరు సరాఫరా కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైపులైన్‌కు మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి, సెల్ నం: 94401 49679

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

రేకుల షెడ్డు ప్రారంభం

హుజూరాబాద్: పట్టణ శివారులోని పాటి మీద ఆంజనేయస్వామి సరస్వతి మాత సహిత ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం హుజూరాబాద్‌కు చెందిన జగన్ రేకుల షెడ్డును ఏర్పాటు చేయించారు. మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికశ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం జగన్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముత్యంరాజు, తిరుమలయ్య, ప్రదీప్,


షెడ్డును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

భూమ్ రామకృష్ణ, రాంబాబు, వాసు, దోమకుంట్ల రాజు, భక్తులు ఉన్నారు.

వర్గీకరణ అమలు చేయకుండానే టీచర్ ఉద్యోగాలు భర్తీ

చిగురుమామిడి: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే సీఎం రేవంత్‌రెడ్డి టీచర్ ఉద్యోగాలు భర్తీచేసి మాదిగ జాతికే ద్రోహం చేశారని, అసెంబ్లీలో ఇచ్చిన మాటపై నిలబడకుండా ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్‌మాదిగ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి అనిల్ హాజరై మాట్లాడారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగనియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ అమలుకు మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ చిగురుమామిడి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొబ్బల బాబు, ఎంఎస్పీ అధ్యక్షుడిగా మట్టెల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు, నలుగురు కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు టి. వసంత్‌మాదిగ, ఉపాధ్యక్షుడు డి. అంజయ్య, జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేశ్, నాయకులు నవీన్, ఏడేల్లి సంపత్, ఆదిమల్లయ్య, కాత మల్లయ్య, బెజ్జంకి అంజయ్య పలువురు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలిస్తే ఒకలా, ఓడినప్పుడు మరోలా మాట్లాడటం సరికాదని సుప్రీం కోర్టు పేర్కొందన్నారు.

వీణవంక: ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందని బ్యాలెట్ విధానం ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు కొట్టేసిందని, ఎన్నికల్లో ఓడినప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను నాయకులు ఎత్తిచూపుతున్నారని, రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని ధర్మాసనం పేర్కొందని తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు.

- **గ్రానైట్ క్వారీల పరిశీలన**

శంకరపట్నం: మండలంలోని ఆరు గ్రానైట్‌క్వారీలను మంగళవారం ఎంపీడీవో కృష్ణప్రసాద్ పరిశీలించారు. మండలంలోని కాచాపూర్, కొత్తగట్టు, ఆముదాలపల్లి గ్రామాల్లోని ఆరుగ్రానైట్ క్వారీలను పరిశీలించాలనే కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో పరిశీలించారు.

- **రా రైస్ మిల్లర్స్ కమిటీ రాజీనామా**

శంకరపట్నం: రా రైస్‌మిల్లర్స్ జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యులు మంగళవారం రాజీనామా చేసినట్లు రా రైస్‌మిల్ జిల్లా అధ్యక్షుడు తనుకు సురేశ్ తెలిపారు. రైస్‌మిల్లర్స్ అసోషియేషన్ జిల్లా, రాష్ట్రంలో ఒకటే ఉండాలని రాజీనామా చేశామన్నారు.

- **కులగణన సర్వే**

శంకరపట్నం: మండలంలో 15,473 కుటుంబాల కులగణన సర్వే చేసినట్లు ఎంపీవో ప్రభాకర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో 40 కంప్యూటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నట్లు వివరించారు. మంగళవారం 2300 కుటుంబాల కుల గణన సర్వే వివరాలు ఆన్‌లైన్ చేశామన్నారు. గ్రామపంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్‌తో పాటు ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్లు ఆన్‌లైన్ చేస్తున్నారని పేర్కొన్నారు.

- **బోరు, మోటారు మంజూరు**

చొప్పదండి: పట్టణంలోని సమ్మక్క, సారలమ్మ, దుర్గామాత దేవాలయాల వద్ద బోరు, మోటార్‌ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు అధికారులు మంజూరు చేశారని జాతర ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకులు చీకట్ల లచ్చయ్య తెలిపారు. జాతర కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించగా మంజూరు లెటర్ అందించారని, భక్తుల సౌకర్యార్థం నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే, సహకరించిన కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

- **అదృశ్యం కేసు నమోదు**

జమ్మికుంట: మైనర్ బాలిక అదృశ్యం కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి మంగళవారం తెలిపారు. మున్సిపల్ పరిధి మోత్కులగూడెం గ్రామానికి చెందిన బాలిక సోమవారం రాత్రి కనిపించకపోవడంతో తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

- **భార్యాభర్తలకు తీవ్రగాయాలు**

జమ్మికుంట: ఆటోట్రాలీ, బైక్ ఢీకొన్న ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై మున్సిపల్ పరిధి మోత్కులగూడెంకు చెందిన దంపతులు మొలుగూరి రాజేశ్, స్రవంతి మంగళవారం బైక్‌పై వెళ్తుండగా ఆటోట్రాలీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. గాయాలపాలైన ఇద్దరిని 108లో ఆసుపత్రికి తరలించారు. పోలీసులు చేరుకొని ఆటోట్రాలీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

- **ఇసుక ట్రాక్టర్ పట్టివేత**

జమ్మికుంట: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి మంగళవారం తెలిపారు. పట్టణంలోని కొత్తపల్లి వద్ద ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కోరపల్లికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు.

- **ముగ్గురిపై కేసు**

జమ్మికుంట: ఇల్లు కిరాయి విషయంలో దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. పట్టణంలోని మారుతినగర్‌లో పానగంటి రవి ఇంటిని రామచందర్ కు లీజుకు ఇచ్చాడు. రామచందర్ మరో ముగ్గురికి ఇల్లు కిరాయి ఇచ్చాడు. కిరాయి ఇవ్వకపోవడంతో రామచందర్ ఇంటికి తాళం వేయగా ముగ్గురు దాడికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

- **పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత**

తిమ్మాపూర్: మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన కొంపెల్లి సతీశ్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఎల్ఎండీ పోలీసులు సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్‌ను గుర్తించారు. మంగళవారం ఎస్సై వివేక్ బాధితుడికి ఫోన్ అప్పగించారు.

- **పరామర్శ**

వీణవంక: మండలంలోని దేశాయిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్ల కొండాల్ రెడ్డి తండ్రి పుల్లారెడ్డి మృతి చెందగా అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేశ్‌రెడ్డి మంగళవారం అంతిమయాత్రలో పాల్గొన్నారు. లస్మక్కపల్లిలో అనారోగ్యంతో మృతి చెందగా మహిళా కుటుంబాన్ని పరామర్శించారు.